మద్యానికి బానిసై.. ఆత్మహత్య

కుత్బుల్లాపూర్: కుటుంబ కలహాలతో ఓ వ్యక్తి వాటర్ ట్యాంకు పైనుంచి దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. జీడిమెట్ల పోలీసుల కథనం ప్రకారం.. శ్రీకాకుళం జిల్లాకు చెందిన రాము కుటుంబ సభ్యులతో కలిసి కొంత కాలంగా జీడిమెట్ల డివిజన్‌లో ఉంటున్నాడు. కుటుంబ సమస్యలతో అతడు బాధపడుతూ మద్యానికి బానిసయ్యాడు. మూడు రోజుల కిందట కాలనీలోని ఓ వాటర్ ట్యాంకు పైకి ఎక్కి కిందకు దూకడంతో తీవ్ర గాయాలయ్యాయి. ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ప్రకటన

భాగ్యనగర్
కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ లిమిటెడ్
(T.A.No. 154/61)

సైట్ వద్ద ఆదివారం 08 సెప్టెంబర్, 2024న ఉ॥ 10.00 గంటలకు జనరల్ బాడీ మీటింగ్ నిర్వహిస్తోంది. సభ్యులందరూ హాజరు కావలసిందిగా మనవి.

పర్సన్-ఇన్‌ఛార్జ్ కమిటీ

TELANGANA STATE CO-OPERATIVE APEX BANK LTD.
(State Govt. Partnered Scheduled Bank); # 4-1-441, Troop bazar, Hyderabad-500 001, BRCC, Bkg. Department. Ph.: 040-24685557, Fax: 040-24685610; www.tscab.org

230th GOLD AUCTION NOTICE

Public auction of pledged gold ornaments pertaining to the Gold Loan defaulters under Normal and Commercial gold loans as per the list given below will be held at the Bank's Head Office premises situated at Troop Bazar, Hyderabad on **29.08.2024**. The EMD of Rs. 10,000/- will be collected in Cash on production of PAN & Residence Proof (Xerox) along with originals between **01.00 PM and 01.30 PM** and the auction will begin **at 01.30 PM.** Publication charges will be loaded for the loan A/Cs published today and closed on or after **22.08.2024.** The Bank has right to cancel / postpone the auction without any notice. **Further GST @ 3% will be charged on the bid amount as per the directions of Government of India.**

SECUNDERABAD BRANCH: (1) 787/20338, Rajasekharan Himabindu, 6-2-91/2, New Bhoiguda, Sec'bad. (2) 787/20372, M. Giridhar Sagar, 10-3-32/9/37 St 9, Sec'bad, Hyd. **HIMAYATHNAGAR BRANCH:** (1) 787/22257, P. Mahesh Kumar, H.No. 3-6-350/3, Chandra Nagar, Basheerbagh, Hyd. (2) 787/22268, M. Prem Kumar, H.No. F.No. 420, Venkateswara temple Rd, Uppal. (3) 787/22272, Manikya Prabhu Manepalli, H.No. 3-6-490, Nath Village, Himayathngar, Hyd. (4) 787/22302, Ganji Ramya, H.NO. 2-1-160 & 161, Nallakunta, Hyd. (5) 787/22329, B. Ravinder, 16-2-147/2, Dayanand Nagar, Malakpet. (6) 787/22330, B. Ravinder, 16-2-147/2, Dayanand Nagar, Malakpet. (7) 787/22349, Manikya Prabhu Manepalli, H.No. 3-6-490, Nath Village, Himayathngar, Hyd. (8) 787/22356, B. Ravinder, 16-2-147/2, Dayanand Nagar, Malakpet. (9) 787/22397, P. Swathi, H.No. 1-2-607/23/2/3, Sec'bad, Gandhinagar. **MASABTANK BRANCH:** 787/26565, K. Sirisha Reddy, H.No. 6-2-28, Chandrika Colony, Hyd. **CHARMINAR BRANCH:** (1) 787/35605, Mohammed Mazher Ahmed, H.No. 18-13-132/GN/18, Ghouse Nagar, Bandlaguda. **CHAMPAPET BRANCH:** (1) 787/39097, Mohm. Akram Ahmed, H.No. 17-2-981/1, Rain bazar, Hyd. (2) 787/39185, Ch. Madhavi, H.No. 17-2-714/47/B, Madannapet Mandi, Saidabad. (3) 787/39345, M. Sridhar Reddy, H.No. 8-8-373, Green Park Colony, Karmanghat, Hyd. (4) 787/39355, N. Hemanth Reddy, H.No. 17-1-469/A/42/2, Adarsh Nagar, Champapet. **JUBILEE HILLS BRANCH:** (1) 787/30016, Harikrishna. K, 8-3-977/8/5/A, Subash Nagar, Srinagar Colony, Hyd. (2) 787/30080, B. Shyam Kumar, H.No. 16-03-21/827/A, Bhagath Singh Nagar, Hyd. (3) 787/30197, Anupama Gudla, P.No. 105, Siddharth Nagar, Vengal Rao Nagar, Hyd. (4) 787/30266, Ch. Raja, H.No. 8-3-231/B/225, Sri Krishna Nagar, Yousufguda, Hyd. (5) 787/30272, D. Parvathamma, 8-2-293/82/F/BSN/197, Bagath Sing Colony, Filmnagar, Hyd. **HEAD OFFICE:** (1) 787/12507, Y. Apoorva, H.No. 6-3-1216/1, PNo. 104, Begumpet, Sec'bad. (2) 787/12508, Y. Ankitha, H.No. 8-2-469/3, F.No. 3D, Banjara Hills, Hyd. (3) 787/12621, K. Jitender Kumar, H.No. 4-6-151, Mothi Market, Esamia Bazar, Hyd. (4) 787/12641, Khaja Mir Zakirhussain, H.No. 16-7-496, Azampura, Hyd. **MALKAJGIRI BRANCH:** 787/9056, K. Narsimha, 12-10-590/80/1, Wasasiguda, Sec'bad. **GACHBOWLI BRANCH:** (1) 787/10976, Kasthuri Bhupalam, P.No. 365, Sri Ram Nagar Colony, Kondapur, Hyd. (2) 787/11017, Mohammed Salman, P.No. 36, Gulshan Nagar, Gachibowli, Hyd. (3) 787/11031, A. Venu, H.No. 2-31/A56, Shivaji Nagar, Lingampally, Hyd. (4) 787/11043, K. Rahul Goud, P.NO. 30, Telecom Nagar Colony, Gachibowli, Hyd. (5) 787/11049, Mudavath Janaki, H.No. 2-57, Indira nagar, Gachibowli, Hyd. (6) 787/11063, Syed Asgar Ali, H.No. 12-2-418/1/B/47, IIIrd Floor, Vishwas Nagar Colony, Murad Nagar, Gudimalkapur, Hyd. (7) 787/11073, Kethavath Thary, 2-40/F A Block, Izzath Nagar, Khanamet, Serilingampally. **UPPAL BRANCH:** (1) 787/11341, Mr K.Sampath Reddy, P.No.10, Bheem Reddy Nagar, Boduppal, Hyd. (2) 787/11436, Mr Parnandi Sunil, P.No.122, Balaji Hills, Boduppal, Hyd. (3) 787/11448, Mrs Mekala Pavani, P.No.23, Seshasai Nagar, Uppal, Hyd. (4) 787/11471, Mrs Manasa Boothkuri, H.No.2-11-129/A, Srinagar Colony, Uppal, Hyd. (5) 787/11481, Mr Parnandi Sunil, P.No.122, Balaji Hills, Boduppal, Hyd. (6) 787/11489, Mr Chityala Bhasker, Chilaka Nagar, Uppal, Hyd. (7) 787/11545, Mrs Vure Sakunthala, H.No.1-228/38/418, Boduppal, Hyd. **BANDLAGUDA BRANCH:** (1) 787/7761, Mrs Seelam Swetha, South End Park, Mansoorabad, Hyd. (2) 787/7814, Mr Gangadinwale Sanju Singh, Puranpool, Asif Nagar, Karwan Sahu, Hyd. (3) 787/7828, Mr Kothapally Srinivas, P.No.154, Anand Nagar, Bandlaguda, Hyd. **SAROOR NAGAR BRANCH:** (1) 787/4891, Mr Surepelly Srinivasulu, P.No.174, ABHTU Colony, V.Puram, Hyd. (2) 787/4918, Mrs Surakarapu Satyamma, Tapovan Colony, Karmanghat, Hyd. **MEERPET BRANCH:** 787/4855, Mrs. Varudhini aliyas Rakshitha, P.No. 91, Prashanthi hills, Meerpet, Saroornagar, Ranga reddy. **BADANGPET BRANCH:** 787/5645, Mr Gajula Pavan, 6-10-3/7, Shivarampally, Rajendranagar, Hyd.

Sd/- Dy. GENERAL MANAGER, (BRCC)

మళ్లీ పెరుగుతున్న

సెల్‌ఫోన్ స్నాచింగ్‌లు

ఉన్నతాధికారులు సీరియస్ అవుతున్నా..

క్షేత్ర స్థాయిలో అంతంత మాత్రంగానే నిఘా

సిటీబ్యూరో, ఆగస్టు 21 (నమస్తే తెలంగాణ): హైదరాబాద్‌లో రాత్రి వేళల్లో మళ్లీ చైన్‌స్నాచింగ్‌లు పెరుగుతున్నాయి. మూడు నెలల కిందట నగరంలో రాత్రి అయ్యిందంటే చాలు స్నాచింగ్ ముఠాలు హాల్‌చల్ చేశాయి. ఆ ముఠాలను కట్టడి చేసేందుకు పోలీసులు డెకాయి ఆపరేషన్లు నిర్వహిస్తూ.. స్నాచర్లపై కాల్పులు కూడా జరిపి భయాన్ని సృష్టించారు. స్నాచర్లను అరెస్ట్ చేస్తూ, కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నారు. దీంతో గడిచిన మూడు నెలలు నేరాలు జరగలేదు. తాజా పరిణామాల నేపథ్యంలో స్నాచింగ్ ఘటనలు వరుసగా జరుగుతున్నాయి. ఈ సారి మాత్రం ఉన్నతాధికారులు సీరియస్‌గా ఉన్నారు. ఎక్కడ స్నాచింగ్ జరిగినా.. సంబంధిత స్థానిక ఏసీపీ, ఇన్‌స్పెక్టర్, సెక్టార్ ఎస్సైలపై ఉన్నతాధికారులు సీరియస్ యాక్షన్ తీసుకుంటున్నారు. ఇటీవల ఎస్ఆర్‌నగర్ పరిధిలో రాత్రి సమయంలో ఓ స్నాచింగ్ జరిగింది. అదే ఠాణా పక్కన జరిగిన మరో ఘటనలో సెల్‌ఫోన్ స్నాచింగ్ జరిగింది. వీటిపై నగర పోలీస్ కమిషనర్ స్పందిస్తూ.. ఏసీపీపై సీరియస్ అయినట్లు సమాచారం. ఈ మేరకు ఆ ఏసీపీని కేంద్ర కార్యాలయానికి కూడా అటాచ్ చేశారు.

ఒంటరిపై.. స్నాచర్ పంజా!

రాత్రి వేళల్లో ఒంటరిగా నడుచుకుంటూ, బైక్‌పై వెళ్తుంటే ఏ స్నాచర్ ఎక్కడి నుంచి దాడి చేస్తాడోనన్న భయం ప్రజల్లో మొదలైంది. ఇటీవల తుకారాంగేట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో బైక్‌పై వెళ్తూ.. ఇద్దరు స్నాచర్లు సెల్‌ఫోన్ స్నాచింగ్‌లకు పాల్పడ్డారు. చార్మినార్ పోలీస్‌స్టేషన్ పరిధిలో మాట్లాడుకుంటూ వెళ్తున్న ఓ వ్యక్తి వద్ద నుంచి సెల్‌ఫోన్ లాక్కొని పరారయ్యారు. ఈ రెండు ఘటనల్లోనూ నిందితులను పోలీసులు పట్టుకున్నారు. స్నాచింగ్ ఘటనలు జరగకుండా యాంటీ స్నాచింగ్ టీమ్‌లను రంగంలోకి దింపినా.. తిరిగి స్నాచింగ్ ఘటనలు పెరిగిపోతుండటంతో స్థానిక పోలీసులు సైతం ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

విజిబుల్ పోలీస్ ఎక్కడ..!

స్నాచింగ్ ఘటనలపై ఉన్నతాధికారులు సీరియస్‌గా ఉన్నా.. క్షేత్ర స్థాయిలో పనిచేసే సిబ్బంది మాత్రం తమ దారి తమదే అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. విజిబుల్ పోలీసింగ్‌తో ఇలాంటి ఘటనలు జరగకుండా కట్టడి చేయవచ్చు. కాగా.. స్నాచింగ్ ముఠాలను పట్టుకునేందుకు డెకాయి ఆపరేషన్లు చేస్తూ యాంటీ స్నాచింగ్ బృందాలు తిరుగుతున్నాయి. ఈ బృందాలే స్నాచర్లను పట్టుకుంటున్నాయి. క్షేత్ర స్థాయిలో పనిచేసే సిబ్బంది మాత్రం తమకెందుకులే అన్నట్లు వ్యవహరిస్తున్నారు. దీంతో విజిబుల్ పోలీసింగ్ అనే విషయాన్ని మర్చిపోయారు. రాత్రి వేళల్లో ముమ్మరంగా పెట్రోలింగ్ నిర్వహించాల్సి ఉన్నా.. ఆ దిశగా చర్యలు తీసుకోవడం లేదు. క్షేత్ర స్థాయిలో రోజు వారీగా సిబ్బంది ఏమి చేస్తున్నారు.. వంటి వివరాలు నమోదు చేసే డెయిలీ రిపోర్టును చూసే అధికారులు లేకపోవడంతో పెట్రోలింగ్ వ్యవస్థతో పాటు బ్లూకోల్ట్స్, పుట్ పెట్రోలింగ్ సిబ్బంది అంతా నిద్రావస్థలోకి వెళ్తున్నారనే విమర్శలు వస్తున్నాయి.

సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న రాచకొండ సీపీ సుధీర్‌బాబు

శాంతియుత వాతావరణంలో

గణేశ్ ఉత్సవాలు నిర్వహించాలి

రాచకొండ సీపీ సుధీర్‌బాబు

సిటీబ్యూరో, ఆగస్టు 21 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో జరిగే అతిపెద్ద ఉత్సవాల్లో ఒకటైన గణేశ్ చవితి వేడుకలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు సూచించారు. గణేశ్ ఉత్సవాల ఏర్పాట్లపై నేరేడ్‌మెట్‌లోని కమిషనరేట్ కార్యాలయంలో పోలీసులు కమిషనర్ బుధవారం పోలీస్ అధికారులతో కలిసి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. గణేశ్ విగ్రహాల ప్రతిష్టాపనకు ముందు నుంచే మండపాల నిర్వాహకులతో సమావేశాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ వేడుకల్లో శాంతి భద్రతల సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ విషయంలో ప్రతి ఒక్కరూ సమష్టిగా కృషి చేయాలని, ఇందుకు పౌర విభాగాలను సమన్వయం చేసుకోవాలన్నారు. జీహెచ్ఎంసీ, అగ్నిమాపక, నీటిపారుదల, విద్యుత్, రవాణా.. తదితర శాఖల అధికారులతో కలిసి సమన్వయం చేసుకోవాలన్నారు. నిమజ్జనానికి వచ్చే వారితో మర్యాదగా ఉండాలని, డయల్ 100కు వచ్చే కాల్స్‌కు సత్వరమే స్పందించాలని, సీసీటీవీలను విస్తృతంగా వినియోగించుకుంటూ విజిబుల్ పోలీసింగ్‌కు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. సుప్రీం కోర్టు ఉత్తర్వుల మేరకు రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లు వినియోగించాలన్నారు. మండపాలలో డీజేలకు అనుమతి లేదన్నారు. మండపంలో తప్పని సరిగా వలంటరీలు రోజంతా ఉండాలని సూచించారు. మండపాల వద్ద విద్యుత్ ప్రమాదాలు జరగకుండా నాణ్యమైన విద్యుత్ పరికరాలను వాడాలని, ప్రతి గణేశ్ మండపం వద్ద విధిగా పాయింట్ బుక్స్ ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రజలందరి సహకారంతో గణేశ్ ఉత్సవాలు శాంతియుత వాతావరణంలో ఘనంగా జరుపుకోవాలన్నారు. సోషల్‌మీడియాలో వచ్చే తప్పుడు వార్తలు, వదంతులు ప్రజలు నమ్మవద్దన్నారు. వదంతులు సృష్టించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో డీసీపీలు రాజేశ్ చంద్ర, అరవింద్ బాబు, పద్మజ, ప్రవీణ్‌కుమార్, సునీతారెడ్డి, కరుణాకర్, శ్రీనివాస్, మురళీధర్, రమణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దోపిడీ కేసులో నిందితుడికి ఏడాది జైలు

మారేడ్‌పల్లి: రైల్వే ప్రయాణికురాలి మెడలోంచి పుస్తెలతాడు చోరీ చేయడంతోపాటు అడ్డుగా వచ్చిన బాధితురాలి భర్త పై కత్తితో దాడి చేసిన నిందితుడికి సికింద్రాబాద్ రైల్వే న్యాయస్థానం ఏడాది జైలు శిక్షతో పాటు రూ.200 జరిమానా విధిస్తూ బుధవారం తీర్పునిచ్చినట్టు రైల్వే ఇన్‌స్పెక్టర్ సాయిఈశ్వర్ గౌడ్ తెలిపారు. 2022, డిసెంబర్‌లో పి.అశోక్, పి.కనక మహాలక్ష్మి దంపతులు నిజామాబాద్ నుంచి కాచిగూడ ఎక్స్‌ప్రెస్ జనరల్ కోచ్‌లో ప్రయాణం చేశారు. రైలు సీతాఫల్‌మండి స్టేషన్ ప్లాట్‌ఫాంకు చేరుకోగా.. నేపాల్‌కు చెందిన దినేశ్ (26).. కనక మహాలక్ష్మి పుస్తెలతాడు తెంచుకొని పారిపోతుండగా.. గమనించిన అశోక్ నిందితుడిని అడ్డుకునే ప్రయత్నం చేయడంతో కత్తితో ఛాతిపై దాడిచేసి పారిపోయాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేపట్టిన రైల్వే పోలీసులు నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ కేసులో పీపీ సరితారాణి వాదనలు వినిపించారు. నిందితుడికి ఏడాది జైలు శిక్ష, రూ.200 జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పును వెల్లడించినట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

నిరంతరం ప్రజల కోసం పనిచేయాలి

డీజీపీ జితేందర్

బండ్లగూడ, ఆగస్టు 21: పోలీసులు నిరంతరం ప్రజల కోసం పనిచేయాలని డీజీపీ జితేందర్ పేర్కొన్నారు. తెలంగాణ పోలీస్ అకాడమీని బుధవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా శిక్షణ పొందుతున్న సబ్ ఇన్‌స్పెక్టర్లతో ఆయన చర్చించారు. అనంతరం మాట్లాడుతూ.. పోలీసులు ఫిర్యాదుదారు పట్ల సానుభూతిని కలిగి ఉండాలన్నారు. వారితో మర్యాదగా మెలిగి, సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. వృత్తిపట్ల బాధ్యతాయుతంగా పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అకాడామీ డైరెక్టర్ అభిలాష బిస్ట్, అకాడమీ జాయింట్ డైరెక్టర్ మురళీధర్, డిప్యూటీ డైరెక్టర్లు వెంకటేశ్వర్లు, నర్మదా, సునీతామోహన్ పాల్గొన్నారు.

వామ్మో.. ఏం స్ఫూర్తి

రెండుగంటల పాటు తన ఇంటి అడ్రస్ చెప్పని వైనం

చివరకు ఇంట్లో సోదాలు జరిపిన ఏసీపీ అధికారులు

లెక్కకు మించి అక్రమాస్తులు గుర్తించినట్లు సమాచారం

స్ఫూర్తిరెడ్డి

మణికొండ, ఆగస్టు 21: సర్కారు ఉద్యోగమంటే.. అక్రమంగా ఆస్తులు సంపాదించడమే లక్ష్యంగా కొంతమంది అధికారులు బరితెగిస్తున్నారు. ప్రధానంగా క్షేత్ర స్థాయిలో పనిచేసే అధికారులే కోట్లకు పడగలెత్తి అక్రమాస్తులు సంపాదించారంటే వారి పైఅధికారుల పరిస్థితి మరి ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. రెవెన్యూ, ఇరిగేషన్, జలమండలి శాఖల్లో అవినీతి అధికారుల జాబితా గండిపేట రెవెన్యూ మండల పరిధిలో క్రమేణా పెరుగుతోంది. ఇటీవల మండల రెవెన్యూ శాఖ సర్వేయర్ గణేశ్, ఇరిగేషన్‌శాఖ ఏఈ నికేశ్‌కుమార్‌లు అక్రమదారిలో అనుమతులు ఇచ్చేందుకు లంచం తీసుకుంటూ అవినీతి నిరోధకశాఖ అధికారులకు దొరికారు. తాజాగా మణికొండ జలమండలి శాఖ మేనేజర్ స్ఫూర్తిరెడ్డి రెండు ఇంటి నల్లాల కనెక్షన్ల కోసం రూ.30వేలు లంచం తీసుకుంటూ మంగళవారం రెడ్‌హ్యాండెడ్‌గా ఏసీబీ అధికారులకు దొరికారు. కాగా, ఆమెను అరెస్టు చేసిన అధికారులు బుధవారం స్ఫూర్తిరెడ్డి ఇంట్లో సోదాలు జరిపేందుకు తీసుకువస్తుండగా ఇంటి అడ్రస్సు చెప్పమంటే అధికారులను ముప్పుతిప్పలు పెట్టారు. మణికొండ మున్సిపాలిటీ పుప్పాలగూడలో నివాసముంటున్న ఆమె తన ఇంటి అడ్రస్సు మరిచిపోయానంటూ రోడ్డు తిప్పి చూపుతుండటంతో అధికారులు తీవ్రస్థాయిలో స్ఫూర్తిరెడ్డిపై మండిపడ్డట్లు తెలిసింది. తన ఇంట్లో అక్రమాస్తుల వివరాలు బయట పడకుండా ఉండేందుకు దాదాపు రెండు గంటలపాటు హైడ్రామా చేసిందని సమాచారం. అయితే చివరకు ఆమె ఇంటికి చేరుకున్న ఏసీబీ అధికారులు సోదాలు చేస్తే లెక్కకు మించి ఆస్తుల బయట పడ్డట్లు సమాచారం. విలువైన బంగారం, నగదుతోపాటు బ్యాంకు లాకర్లలో కోట్ల రూపాయల విలువజేసే భూముల డాక్యుమెంట్లను అధికారులు స్వాధీనం చేస్తున్నట్లు తెలిసింది. స్ఫూర్తిరెడ్డి ఇంట్లో సోదాలు పూర్తి చేసుకున్న అధికారులు అక్కడ నుంచి వారి బంధువుల ఇండ్లను సైతం సోదా చేసిన తర్వాత ఆస్తుల వివరాలను ప్రకటిస్తామని తెలిపారు.

వైద్యుల నిర్లక్ష్యం.. చిన్నారి మృతి

ఆర్కేపురం, ఆగస్టు 21: అత్యవసర పరిస్థితిలో ఐదేండ్ల చిన్నారిని హాస్పిటల్‌కు తీసుకురాగా.. చికిత్స అందించాల్సిన వైద్యులు అడ్మిషన్ పేరుతో అరగంట ఆలస్యం చేశారని, దీంతో చిన్నారి మరణించిందంటూ కొత్తపేట పారమిత హాస్పిటల్ ఎదుట బంధువులు ఆందోళన చేపట్టారు. వివరాలిలా ఉన్నాయి.. నల్గొండ పానగల్‌కు చెందిన ఐదేండ్ల చిన్నారి అదిర శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది పడటంతో కుటుంబసభ్యులు నల్గొండ టౌన్‌లో ఓ హాస్పిటల్‌కు తీసుకెళ్లారు. పరీక్షించిన వైద్యులు హైదరాబాద్‌కు తీసుకెళ్లాలని సూచించారు. రాత్రి 12 గంటల సమయంలో చిన్నారిని కొత్తపేటలోని పారమిత హాస్పిటల్‌కు తీసుకురాగా.. సుమారు 45 నిమిషాల వరకు ట్రీట్‌మెంట్ చేయకుండా.. అడ్మిషన్, బిల్లు చెల్లింపు పేరుతో చికిత్స అందించడంలో ఆలస్యం చేశారని, దీంతో చిన్నారి మృతి చెందినట్లు తల్లిదండ్రులు ఆరోపించారు. వైద్యులు, హాస్పిటల్ యాజమాన్యం నిర్లక్ష్యం వల్లే తమ పాప మృతి చెందిందని, హాస్పిటల్‌పై చర్యలు తీసుకోవాలని బంధువులు ఆందోళనకు దిగారు. అడ్మిట్ చేయడంలో ఆలస్యం చేయడం వల్లే ఇలా జరిగిందని హాస్పిటల్ వర్గాలు చెప్పడంతో ఆందోళనకు దిగారు. రాత్రి నుంచి పోలీసులు బందోబస్తు చేపట్టారు. ఇదే విషయంపై చిన్నారి తల్లిదండ్రులు డిప్యూటీ డీఎంహెచ్‌ఓ గీతకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు స్వీకరించిన డీఎంహెచ్‌ఓ గీత, వైద్యాధికారి వెంకటరమణ, సరూర్‌నగర్ పీహెచ్‌సీ మెడికల్ అధికారి అర్చన విచారణ చేపట్టారు.

వాహనం ఢీకొని మహిళ మృతి

సైదాబాద్, ఆగస్టు 21: నడుచుకుంటూ వెళ్తున్న ఓ వృద్ధురాలిని వేగంగా దూసుకొచ్చిన వాహనం ఢీకొట్టి వెళ్లిపోయింది. తీవ్ర గాయాలకు గురైన ఆమెను ఆస్పత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ మరణించింది. కాంచన్‌బాగ్ పోలీసుల కథనం ప్రకారం.. బైరామల్‌గూడ పోచమ్మ ఆలయం సమీపంలో నివసించే కిష్టమ్మ (55) బుధవారం నడుచుకుంటూ చాంద్రాయణ గుట్టలోని హరియత్ టౌన్‌షిప్‌లో పనులు చేసేందుకు వెళ్తున్నది. మిధాని ఆర్టీసీ డిపో సమీపంలో నడుచుకుంటూ వెళ్తున్న కిష్టమ్మను గుర్తు తెలియని వాహనం ఢీకొట్టి వెళ్లిపోయింది. గాయపడ్డ ఆమెను స్థానికులు పోలీసులకు సమాచారమిచ్చారు. 108 అంబులెన్స్‌లో ఆమెను ఉస్మానియా దవాఖానకు తరలించగా.. చికిత్స పొందుతూ మృతి చెందింది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

BUSINESS OFFER

★మంచి రన్నింగ్‌లో ఉన్న Biscuits Chikki హోల్‌సేల్ బిజినెస్ చేయడానికి Investment Partner కావలెను. 8106734546.
NT-331717

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739.
NT-332623

OLD AGE HOME

★వృద్ధులు, Rtd. ఎంప్లాయీస్ విలాసవంతమైన గదులు, లిఫ్ట్, మేడిపల్లి, 24/7 మెడికల్ సర్వీస్. ఉప్పల్ మరియు ECIL-కీసర రోడ్, చీర్యాల 'X' రోడ్, భోజన వసతితో. ఫోన్: 7981467036, 9391039990, 9515474083.
NT-331709

PLOT FOR SALE

★DTCP & RERA Approved Villa Plot జస్ట్ 6 లక్షలు మాత్రమే నియర్ యాదాద్రి ఆలేరు కొలనుపాక రిసార్ట్స్ మెంబర్‌షిప్ ఫ్రీ. 6304274859.
NT-339543

★కరీంనగర్ హైవే ఫేస్ ఫేసింగ్‌కి DTCP ఓపెన్ ప్లాట్స్ బెంగళూర్ హైవేకి అతి దగ్గరలో అతి తక్కువ ధరలకే ప్లాట్స్ అమ్మబడును, బ్యాంకు లోన్ Available, Ph: 8885731233, 9948033142.
NT-326216

★షాద్‌నగర్ @ కేశంపేట్‌లో DTCP లేఔట్‌లో, ఫుల్ డెవలప్‌మెంట్స్‌తో 40 EMI పద్ధతిలో 75 గజాల ఓపెన్ ప్లాట్స్ కలవు. నెలకు 10 వేలు మాత్రమే. డైరెక్ట్ కంపెనీ ఆఫర్. సైట్ విజిట్ కొరకు: 9949695027.
NT-331722

★ఔషపూర్ & కేపాల్ దగ్గరలో 100 ఫీట్ రోడ్ ఫేసింగ్‌తో HMDA ప్రాజెక్ట్, 70% బ్యాంకు లోన్‌తో కలదు. స్పాట్ రిజిస్ట్రేషన్. సంప్రదించండి: 9494810299.
NT-339550

★DTCP Layout @ Nandiwanaparthy (Yacharam) 10,299/- per Sq.yd.; YDTA Layout Yadagirigutta 9,299/- per Sq.yd. Call for more Details: 9553147826.
NT-325791

★ఘట్‌కేసర్‌కి అతి దగ్గరలో HMDA ప్లాట్లు తక్కువ ధరకు కలవు. ఇప్పుడే ఇళ్లు కట్టుకోవచ్చు. బీబీనగర్ & భువనగిరి వద్ద HMDA ప్లాట్లు కలవు. 9704695889, 9505980640.
NT-332587

★Plot for Sale at Shadnagar, Mahabubnagar, Bhuthpur, Bhongir, HMDA, MUDA, DTCP and Farm Site's for Reasonable Price, EMI also available. Ph: 9392333567.
NT-336704

HMDA PLOTS

★ఔషపూర్ కేపాల్ ఎయిమ్స్ దగ్గరలో 100 ఫీట్ రోడ్ ఫేసింగ్ లేఔట్ & 70% బ్యాంక్ లోన్ సౌకర్యంతో అన్ని రకాలుగా అభివృద్ధి చెందిన మా HMDA ప్రాజెక్టులో ప్లాట్లు కొనే సువర్ణ అవకాశం. మొదటి 5 ప్లాట్ల బుకింగ్‌కు 5 గ్రాముల బంగారం ఉచితం. సంప్ర: శంకర్-9848028322.
NT-336701

LAND FOR SALE

★ఊటీ (Ooty Tamilnadu) ఆహ్లాదకరమైన వాతావరణంలో 8 ఎకరాల భూమి, ఇల్లు గెస్ట్‌హౌసెస్ & రిసార్ట్స్ విల్లాలు కట్టుటకు అమ్మబడును. 9500108888.
NT-326226

WANTED

jobs Apply Now!

★స్త్రీ/పు॥లు సెక్యూరిటీ గార్డ్, ASO, Qly: 10th-డిగ్రీ, 8 గంటలు, జీతం: 25 to 35 వేలు, Ex సర్వీస్‌మెన్ 8 గంటలు, జీతం: 30 వేలు, హౌస్‌కీపింగ్ 12 వేలు-15 వేలు All ఏరియాస్. Ph: 9030121804.
NT-339549

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-325792-All

★అర్జెంటుగా హౌస్‌కీపింగ్ సూపర్‌వైజర్స్, సెక్యూరిటీ గార్డ్స్ మరియు కార్ డ్రైవర్స్ కావలెను. సంప్ర: 9392663777, 9246663777.
NT-336703

★డ్రైవర్ అవసరం! హైదరాబాద్‌లో ఎవరెస్ట్ ఫ్లిట్ CNG కార్ డ్రైవ్ చేయండి మరియు నెలకు Rs. 25,000* సంపాదించండి!! +91 9324912075 కి కాల్ చేయండి.
NT-075

★రెడీమిక్స్‌ప్లాంట్ కొరకు ఎలక్ట్రికల్ వర్క్స్ తెలిసిన 2-3 సంవత్సరాల అనుభవం వున్న ఇండస్ట్రియల్ ఎలక్ట్రీషియన్ కావలెను. అర్హత: ITI (Electrical), వర్క్ లొకేషన్: గండి మైసమ్మ, హైదరాబాద్. సంప్రదించగలరు: 8978192187.
NT-34

CHANGE OF NAME

★I, BHYRI VENKAT SIVA MOKSHITH, S/o. Sridhar Bhyri, R/o. 403B, Dollfine Estates, Miyapur. Changing My Name as MOKSHITH VENKKATA SHIVA BHYRI vide affidavit dated 20-08-2024 at Hyderabad.
NT-20722

★I, PUSKUR SANDHYA KIRAN RAO, W/o. Puskur Venkat Ramana Rao, R/o. Flat No. 102, 1st Floor, Abode Trends, Lakshmi Nagar Colony, Miyapur, Serilingampally Mandal, K.V.Rangareddy District-500 049. Changed My Name as PUSKUR SANDHYA KIRAN.
NT-331751

LOSS OF DOCUMENTS

I, VISHAL SONY JAIN, S/o. Late Jinendra Raj Sony Jain, Aged about 34 years, Occ: Business, R/o. H.No. 5-3-34/15, Jeera, Raniganj, Secunderabad-500 003. Lost My Original Agreement of Sale cum General Power of Attorney Document No. 235/2001 and Original Sale Deed Document No. 2090 of 1978 while shifting My House in April 2024. If found please Contact Phone No.: 9949676258

LOSS OF DOCUMENTS

I, Smt. MEREDDY ARUNA, W/o. Mereddy Satish Reddy, H.No. 6-123, Pochamma Bagh, Saroornagar, Ranga Reddy (D). My GPA Documents Deed No. 1514/1992, Date: 30/12/1992. Plot No. 41, Sy.No. 11/6, Khanammet, Sherilingampally, R.R. Dist. during traveling L.B.Nagar to Nagole. If anyone found, pls. Call: 8125142030

LOST

★I, CHITRAIKANI NATARAJAN, S/o. V Chitraikani Nadar, Aged 50 Yrs., Occ: Business, R/o. H.No. 11-13-704, Flat No. 404, Road No. 4/D, Gayatri Hills, Green Hills Colony, Back Side of Ozone Hospital, Saroornagar, R.R. Dist., TS-500 035. Lost My Original Passport No. K2501158, issued on 23/01/2012 and Expired Date on 22/01/2022, while travelling from Kothapet to Green Hills Colony on 14/08/2024. Insipte of My best efforts putin, I am unable to traceout. Finder may Ph: 9849490364.
NT-Jella

★I, NARSING RAJ MAMINDLA, R/o. H.No. 8-6-147/1, L.B.Nagar, Old Bowenpally, Secunderabad